వార్త



## బాధితులను పరామర్శిస్తే అక్రమ అరెస్టులా?

లోకేష్ అక్రమ అరెస్టుపై మండిపడ్డ నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు ఆగస్టు 21, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలకు బలైపోయిన బాధితులను పరామర్శిం చేందుకు వెళుతున్న జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం నారా లోకేష్ అరెస్టుపై తీవ్రంగా ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ అరాచకాలపై దౌర్జన్యాలపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ దౌర్జన్యాల బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలుగు దేశం నేతలపై అక్రమ అరెస్టులు చేయడంపై పెట్టిన శ్రద్ధ పదోవంతైన శాంతిభద్రతల పరిరక్షణపై పెట్టాలని ప్రభుత్వాన్ని సూచిం చారు. వైసిపి అధికారం చేపట్టి పాలన కొనసాగిస్తున్న మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ అరాచకాలు వైసీపీ నాయకుల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలపై అనేక దాడులు జరిగితే నిస్సిగ్గుగా వైసిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. ప్రజా నాయకుడిగా నారా లోకేష్ ప్రశ్నిస్తే పోలీసులు అక్రమ అరెస్టులు చేసి ప్రభుత్వవృత్తులుగా పనిచేయడం సరికాదన్నారు రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.

## గంగమ్మ దేవతను దర్శించుకున్న కడప డీఈవో దేవరాజ్

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతపురం గ్రామ పంచాయతీలో వెలసిన గంగమ్మ దేవతను ఆదివారం ఉదయం కడప డీఈవో దేవరాజ్ దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు ఆలయ ఈవో రవీంద్రరాజు, ఆలయ పూజారి సి.సురేంద్రలు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. ఆదివారం కావడంతో గంగమ్మ ఆలయానికి భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీంద్రరాజు, ఆలయ పూజారి సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఎరువులు పురుగుమందులు రవాణా చార్జీలు ట్రాక్టర్ బాడుగలు సంవత్సరం పెరుగుతున్నాయి. గత ఏడాది ఎకరాకు 25 వేల వరకు పెట్టుబడి కదా ప్రస్తుతం 30 వేల రూపాయల వరకు పెట్టుబడి పెరిగింది ఎకరాకు 10000 చొప్పున అదనపు ఖర్చు పెరగడంతో పంట వేయాలంటే భయపడుతున్నారు. వీటికి తోడు దిగుబడి తగ్గిపోతుంది 50 శాతం పెట్టుబడి కూడా వెనక్కి రావడం లేదు 2017 నుంచి 22 వరకు ఉమ్మడి జిల్లాల్లో వేరుశనగ దిగుబడి పరిశీలించగా ఎకరాకు సగటున మూడు క్వింటాలు పండినట్లు రైతు సంఘాలు పేర్కొం టున్నాయి. 2021లో ఖరీఫ్లో కొన్ని మండలాల్లో ఎకరా కు 170 కిలోల దిగుబడి మాత్రమే దక్కింది రాష్ట్రంలో మిగతా జిల్లాలతో పోలిస్తే కడప అన్నమయ్య జిల్లాల్లో వేరుశనగ సగటు దిగుబడి నాలుగోవంతు కూడా లేదు. ఈ క్రమంలో దిగుబడులో హెచ్చుతగ్గుల వల్ల వేరుశనగ పంటసాగుపై రైతులు శ్రద్ధ చూపలేక పోతున్నారు గతంలో ఎకరా పొలం 2000 వరకు కౌలుకు తీసుకుని రైతులు కొందరు పంట వేసేవారు ఇప్పుడు ఉచితంగా ఇస్తామన్నా పెట్టుబడి భయపడి తీసుకోవడం లేదు 2021 లో భారీ వర్షాలు కారణంగా పంట దెబ్బతింది. ఈసారి సాగుపై ఆసక్తి చూప డం లేదు. వీటికి తోడు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది గత ప్రభుత్వం ఎకరాకు 12000 పంట రాయితీ ఇచ్చేది 2019 నుంచి పెట్టుబడి రైతుకు పెట్టుబడి రాయితీ ఊసేలేదు. దీనికి తోడు 2018లో ఇవ్వాల్సిన బకా యిలు అలాగే ఉన్నాయి. ఇటీవల ప్రక టించిన పంటల భీమా వేరుశనగ రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. కొన్ని మండలాల్లో ఎకరాకు 400 మాత్రమే జమ చేశారు మూడేళ్ల నుంచి రైతులకు స్ప్రింకర్లు రాయితీ ఇవ్వక పోవడంతో పెట్టుబడి భారం అధికమైంది క్వింటాల్ 6500 గిట్టుబాటు ధర ప్రభుత్వం ప్రకటించింది అయితే గత ఎడాది రైతుల నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని విమర్శలు లేక పోలేదు వేరుశన సాగుకు ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సా హం అందించలేదు. ఈ ఏడాది కేవలం విత్తనకాయలు మాత్రం 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం గమ నార్హం. ప్రస్తుతం ఎకరా వేరుసెనగ సాగు చేయాలంటే 30 వేల నుంచి 40 వేల అవుతుంది. పంట పండు తుందో ఎండుతుందో తెలియని పరిస్థితి. పదేళ్ల నుంచి కష్టాలు తప్ప మిగులు ఎరుగని రైతులు ప్రత్యామ్నా యంగా కంది, ఉలవ సాగు చేస్తున్నారు.

## జగన్ ఇచ్చిన హామీ ఏమైంది?

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ఈ మేరకు 20 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు అంచనాలు రూపొందించి నివేదికను ప్రభుత్వా నికి పంపారు. సిఎంఒలో ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది. పుణ్యకాలం కాస్తా పూర్తయ్యింది. మరలా వర్షాకాలం సీజన్ తాజాగా ప్రారంభమైంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణాజలాలు పోటెత్తుతున్నాయి. దీంతో దిగువకు నీరును విడుదల చేస్తుండడంతో ఇప్పటికే సోమశిల ప్రాజెక్టు లో 70 టిఎంసిల నీరు నిల్వ ఉంది. నష్టపరిహారం చెల్లించ లేదని పరిస్థితి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సోమశిల ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు నరు నిల్వ చేయద్దని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఈ యేడాది 70టిఎంసిలు మాత్రమే నీరు నిల్వ చేస్తున్నారు. టిజిపి అధికారిక వర్గాలు ద్రవీకరించాయి. ఈనేపథ్యంలో సోమశిల ముంపు సమస్య మరోమారు తెరమీదకు వస్తుం ది. తమకు శాశ్వత పరిష్కారం కావాలని ముంపు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో సిఎంను కోరుతున్నారు. గత యేడాది ఇంజనీరింగ్ అధికారులు పంపిన ప్రతిపాదనలను సిఎంఒ ఇకనైనా పరిశీలిస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బేపారి మహమ్మద్ ఖాన్

రాయచోటి రూరల్, ఆగస్టు 21ప్రభాతవార్త:



అర్చన అడ్వాన్స్ స్కానింగ్ సెంటర్, సూపర్ స్పెషాలిటి న్యూరో కేర్ హాస్పిటల్ ప్రారంభోత్స వంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, రాయచోటి మున్సిపల్ ఛైర్మెన్ షేక్ పాయజ్, రాయచోటి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహ్మద్ ఖాన్‌లు పాల్గొన్నారు. రాయచోటి పట్టణంలో అర్చన నర్సింగ్ హోమ్, బట్టు వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటి న్యూరోకేర్ హాస్పిటల్‌లో అత్యంత మెరుగైన సౌకర్యాలతో అన్నమయ్య జిల్లా ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉండి మెరుగైన సేవలను అందించాలని బేపారి మహమ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిలు వైద్యులను కోరారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న నరేంద్ర మోడీ

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఓబులేసు

ప్రొద్దుటూరు ఆగస్టు 21, ప్రభాతవార్త




దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి ఓబులేసు విమర్శించారు. సిపిఐ జిల్లా మహాసభల సందర్భముగా 2వ రోజు మైదుకూరు రోడ్డు లోని డీజీఎం కళ్యాణ మండపం దగ్గర ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ కామ్రేడ్ రామకృష్ణ ఆదివారం ఎగరవేశారు. అనంతరం వృతవీరులకు ఓబులేసు సిపిఐ శ్రేణులు నివాళులు అర్పించారు. ప్రతినిధుల సభలో ఓబులేసు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ఆధీనంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలైన టెలికాం బ్యాంకింగ్ విశాఖ ఉక్కు, బ్యాంకింగి, తరితరం ప్రవర్ధం విశ్వా ఉక్కు తదితర సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేస్తూ ప్రభుత్వ రంగా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధిక ధరలతో పేద మధ్య తరగతి ప్రజలు రెండుపూటల తిండి నోచుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు అమాంతంగా పెరిగిపోయాయి అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేస్తే 3 చట్టాలను రద్దు చేశారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఉద్యోగం కల్పించలేదని నిరుద్యోగులు పొట్టచేత పట్టుకొని ఇతర రాష్ట్రాలకు వెళ్ళి కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలన ఆగమ్యగోచరంగా ఉందన్నారు. అభివృద్ధి శూన్యమని, పరిశ్రమలు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు చంద్ర బాబుపై పవన్ కళ్యాణ్‌పై విమర్శలు ఉద్యోగస్తులతో గొడవలు పెట్టుకోవడం తప్ప పరిపాలనపై దృష్టి సారించడం లేదన్నారు. తెలంగాణలో అంగన్వాడీ టీచర్లకు 13వేలు వేతనాలు ఇస్తుంటే ఏపీలో 11వేలు వేతనాలు ఇస్తున్నారని కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు రామయ్య నాగ సుబ్బారెడ్డి సుబ్రమణ్యం, గాలి చంద్ర, వెంకటశివ వీరశేఖర్, కరీమున్నిసా ఏవి రమణ యం యం లక్ష్మిరెడ్డి పి. చంద్రశేఖర్, విజయలక్ష్మి . సుబ్బరాయుడు, రామలత పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

ఓబులవారిపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త

గుర్తు తెలియని దుండగుల చేతిలో ఒక వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన ములకల చెరువు మండలంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని దేవుల చెరువు పంచాయతీ గోళ్లవారిపల్లెకు చెందిన పసుపులేటి శ్రీనివాసులు, భార్య శోభా దంపతులు. ములకల చెరువులోని ఒక టమోటా మార్కెట్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి పదేండ్ల కుమార్తె వర్షా, ఐదేండ్ల కుమారుడు మునిచరణ్ సంతానం. శనివారం భార్య శోభా తన భర్త తల్లి పసుపులేటి సాలెమ్మతో కలిసి టమోటా పొలంలో పనులకు వెళ్లింది. పసుపులేటి శ్రీనివాసులు మాత్రం యథావిధిగా మార్కెట్‌కు వెళ్లాడు. ప్రతి రోజూ చుట్టు పక్కల కూలీలను ప్రత్యేక వాహనంలో ఇండ్ల వద్ద వదిలేసి వచ్చేవారు. కానీ శ్రీనివాసులు వాహనంలో పోలేదు. ఏమైందో ఏమో ఉదయం గోళ్లవారిపల్లె సమీపంలోని పొలాల్లో శ్రీనివాసులు(32) శవమై కనిపించాడు. అటువైపు వెళ్లే ప్రయాణికులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం చేరవేశారు. మదనపల్లి డీఎస్పీ రవిమనోహరాచారి, సీఐ శివాంజనేయులు, ఎస్ఎఫ్ఐ డీవై స్వామి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. తలపై రాయితో మోదడంతో ప్రాణాలు వదిలాడు. మార్కెట్‌లో తనతో పాటు పనిచేసే వేణుగోపాల్, శంకర్లపైన అనుమానం ఉన్నట్లు తల్లి సాలెమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న ఎస్ఎఫ్ఐ గుర్తు తెలియని దుండగులు హత్య చేసినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

– టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి

పెండ్లిమర్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త: తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు అరెస్టు అన్యాయమని, కారణం తెలపకుండా అరెస్టు చేయడం ఎంత వరకు సమంసమని ప్రజాస్వామ్యంలో ఎవర్ని ఆయన పరామర్శించినా ఎక్కడికి వెళ్లాలన్నా వారి హక్కు అటువంటి వారిని అరెస్టు చేయడం నీచమైన సంస్కృతని తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నాళ్లీ అక్రమ అరెస్టులు, ఎంతో కాలం జరగవు. తొందరలో మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా దుర్మార్గ పాలన మానుకోవాలని హితవు పలికారు.

## 28న నెలనెలా సీమ సాహిత్యం సదస్సు

కడప ఆగస్టు 20, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 111వ సదస్సును ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా.మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ 111వ సదస్సులో 'తిరుమల రామచంద్ర జీవితం, సాహిత్యం' అనే అంశంపై కడపకు చెందిన కథారచయిత కొత్తపల్లి రామాంజనేయులు ప్రసంగిస్తారని అన్నారు.

## నారా లోకేష్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం

– కడప పార్లమెంటు టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త

నారా లోకేష్‌ని అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని కడప పార్లమెంటు టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా అన్నారు. వైసీపీ దౌర్జన్యాలకు గురైన బాధితులను పరామర్శించ డానికి వస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నారా లోకేష్‌ను, టీడీపీ నేతలను అడ్డుకొని, అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మూడు సంవత్సరాలు వైసీపీ అరాచకాలపై పోలీసుల దౌర్జన్యాలు తెదేపా నాయకులు అన్ని గమనిస్తున్నారు. రాబోయే 2024లో తెదేపా ప్రభుత్వమేనని కాబోయేది ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని గుర్తు పెట్టుకోవాలని కాలం ఎప్పుడు ఒకేలా ఉండదని ఖాదర్‌బాషా హితవు పలికారు.

## త్రిరత్నాలు

జైనమతంలో ప్రస్తావించినట్లు బౌద్ధమతంలో కూడా త్రిరన్నాల గురించి ప్రస్తావించారు. బుద్ధుడు, ధర్మ, సంఘం అనేవి బౌద్ధ త్రిరత్నాలు. వీటినే బౌద్ధ సంప్రదాయంలో,

1.బుద్ధం శరణం గచ్ఛామి

2. ధర్మం శరణం గచ్ఛామి

3. సంఘం శరణం గచ్ఛామి అని పేర్కొటారు. ప్రతి బౌద్ధ మతస్తుడు వీటిని తప్పనిసరిగా ఆచరించాలి.

**మధ్యేమార్గం:** బౌద్ధమతం మోక్షసాధనకు చూపిన మార్గాన్ని మద్యేమార్గం అంటారు. జైనమతం మోక్షసాధనకు అహింసతో కూడిన సల్లేఖన వ్రతాన్నిసూచించగా, బుద్ధుడు అష్టాంగమార్గాన్ని తెలియజేశాడు. బౌద్ధమతాన్నే ప్రతీయ– సము త్పాదన సిద్ధాంతంగా పేర్కొంటారు.

## 23న విద్యా సంస్థల రాష్ట్ర బంద్

– జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపు

జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వినయ్‌కుమార్ స్థానిక శ్రీ శిరిడీ సాయి జూనియర్ కాలేజీ సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్య పరిష్కారం కొరకై రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై అవలంభిస్తున్న విద్యా విధానాలపై పూటకో జీవోను తీసుకొస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించడం జరుగుతోంది. విద్యా విధానం ఆపాలని జీవో 84, 85, 117, 128ని రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలని ఇప్పటికీ కొరతగా ఉన్న పాఠ్యపుస్తకాల పంపిణీ అన్ని పాఠశాలలకు ఇవ్వాలని, విద్యా కానుక యూనిఫాం అన్ని పాఠశాలలకు అందించాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచా లని, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు విద్యార్థులందరికీ అందించాలనీ, పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని, డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలఎని, బైజూస్ ఒప్పందాలను రద్దు చేసి ప్రభుత్వమే ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేయాలన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు కిశోర్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త

అవ వవార్డులో నమాజ్ కట్ట వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 6 గంటల నుంచి జరుగుతుందని ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి పాల్గొంటారని వైసీపీ కార్యాలయ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల, ప్రజల సమస్యల గురించి తెలుసుకుంటారన్నారు.

## సెప్టెంబర్ 22న డీవైఎఫ్ఐ జిల్లా స్థాయి వర్క్‌షాప్

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) కడప జిల్లా స్థాయి వర్క్‌షాప్ సెప్టెంబర్ 11, 12న కడప నగరంలో నిర్వహించడం జరుగుతుందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా స్థాయి వర్క్‌షాప్ కడప నగరంలో ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌నకు జిల్లాలో ఉండే యువజన రంగం నాయకత్వం హాజరవుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధానంగా జిల్లా సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమపై చర్చిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు వదలకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తోం దన్నారు. సెప్టెంబరు 11, 12 తేదీల్లో వీటిపై జరిగే వర్క్‌షాప్‌లో చర్చించి భవి ష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అందరూ జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నగర కార్యదర్శి షాకీర్, నాయకులు విజయ్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ అక్రమ అరెస్ట్ దారుణం



నందలూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త

లోకేష్ అంటే వైసిపి పార్టీకి లాగులు తడుస్తున్నాయని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం నందలూరులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పతనం మొదలైంది. పలాసా వెళ్లకుండా లోకేష్‌ను అడ్డుకోవడం ద్వారా జగన్ ప్రభుత్వం పతనం మొదలైందన్నారు. మొదటి నుంచి లోకేష్ అంటే జగన్ భయపడుతూనే ఉన్నారన్నారు. ఆ సంగతి రాష్ట్ర ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోందని, పలాసలోనే కాదు రాష్ట్రం మొత ం మీద భూఅక్రమాలకు పాల్పడుతున్న ఏకైకపార్టీ వైసిపి అని, కళాశాల పశుసంవర్ధకశాఖ మంత్రి పశువులకన్నా హీనంగా ప్రవర్తిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. గౌతమ్ కుటుంబంపై కక్ష్యకట్టిన శీదర అప్పలరాజును ప్రజలు చీదరించుకొంటున్నారన్నారు. గౌతమ్ కుటుంబం నిజాయితి రాష్ట్ర ప్రజలందరికి తెలుసు అని, శిరీషమ్మను అవమానించడం అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిసి మహిళలను అవమానించడమేనని అప్పలరాజు తెలుసుకోవాలన్నారు. పలాస తెలుగుదేశంపార్టీ నేతలపై అప్పలరాజు ప్రయోగిస్తున్న రాజకీయ వేధింపులను ప్రశ్నించడానికి లోకేష్ పలాస వచ్చారన్నారు. ఆయనను అడ్డుకోవడం జగన్, అప్పలరాజు అసమర్థతకు నిదర్శమన్నారు. లోకేష్‌ను అక్రమంగా అడ్డుకొన్న ప్రతి పోలీసు అధికారికి రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం గమనించాలని ఆయన అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో ఇప్పుడు మీరు ఇప్పుడు ఏ అప్పలరాజు ఆదేశాలతో లోకేష్‌ను అడ్డుకొన్నారో అదే అప్పలరాజు అక్రమాలను విచారింపజేసి మీచేతులతోనే అతన్ని అరెస్ట్ చేయించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శివ, నాయకులు హేమంత్, కార్తీక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నునొప్పి భరించలేక వ్యక్తి బలన్మరణం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 21ప్రభాతవార్త:



రాజుపాలెం మండలం కొరపాడు గ్రామానికి చెందిన కుమ్మర కులస్తుడు అయిన కృష్ణపట్నం శివాంజనేయులు వయసు 35 సంవత్సరాలు అను నతను ఒక సంవత్సరం నుండి తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతూ ఉండి వెన్ను నొప్పి భరించలేక ఆదివారం అనగా 21.08.22 న పురుగుల మందు తాగి మరణించినాడు. మృతునికి ఇద్దరు కుమారులు సంతానం. మృతుని తండ్రి అయిన కృష్ణపట్నం సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఖాజాపీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులు

– వరి సాగు పట్ల అనాసక్తి



దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

మండలంలోని కేసీ కాలువ, తెలుగు గంగ ప్రధాన కాలువలకు నీరు వదలడంతో రైతులు పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. మండల పరిధిలో కేసీ కాలువ కింద సుమారు 11వేల ఎకరాలు ఆయకట్టు ఉంది. అలాగే తెలుగు గంగ కాలువ కింద 6వేల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉంది. గతంలో కేసీ కాలువకు నీరు వచ్చిన వెంటనే వరి సాగు చేసే వారు. అయితే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు పట్ల రైతులు ఆసక్తి చూపడం లేదు. వరి సాగు తప్ప ఇతర పంటలు సాగయ్యే అవకాశం లేని భూములు మాత్రమే వరి సాగు చేస్తున్నారు. దీంతో వరి సాగు పట్ల రైతులు అనా సక్తి చూపుతున్నారు. కేసీ కాలువ కింద రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కేసీ కాలువ నుంచి ఉప కాలువలకు వచ్చే నీటిని పూర్తిగా నిలిపివేసి జొన్న, మొక్కజొన్న, మినుము తదితర పంటలు సాగు చేస్తామని తెలుపుతున్నారు. కేసీ కాలువ కింద 3వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగయ్యే అవకాశం ఉంది. అలాగే ఈ ఏడాది రసాయనిక ఎరువులు డీలర్ల వద్ద, ఆర్‌బీకేల వద్ద సమృద్ధిగా ఉన్నా కొనుగోలు చేసే రైతులు కరవయ్యారు. గతంలో కాలువలకు నీరు వచ్చిన వెంటనే తమకు అవసరమైన రసాయనిక, కాంప్లెక్, యూరియా వంటి ఎరువులు రైతులు కొనుగోలు చేసేవారు. కేసీకి నీరు విడుదల చేసి వారం అవుతున్నా వరి నారు మడ్లు కూడా సాగు చేయడం లేదు. వరి సాగులో నష్టాలు ఎక్కువగా వస్తుండడంతో రైతులు దానిపై మొగ్గు చూపడం లేదు. కౌలు రైతులు కూడా కరవయ్యారు. గతంలో ఎకరాకు 12 బస్తాలు కౌలు ఇచ్చే వారు. ఈ ఏడాది 5 బస్తాలకు కూడా కౌలు కుదుర్చుకుంటున్నారు. ఏది ఏమైనా వ్యవసాయాని సిద్ధంగా ఉన్నా పంట సాగు పట్ల రైతులు ఇష్టపడడం లేదు. ఆరఉ తడి పంటలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా వరి సాగు చేసిన రైతులు నష్టపోవడంతోను అలాగే వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు వరి సాగుకు సిద్ధంగా లేరు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా ఆరు తడి పంటలు సాగయ్యే అవకాశం ఉంది.

## ముఖ్యమంత్రికి పాస్టర్లు కృతజ్ఞతలు

కడప ఆగస్టు 20, ప్రభాతవార్త



కడప నగరం, 48 డివిజన్, కృపా కాలనీ లోని న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ గార్ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అర్హులైన 5,196 మంది ఇండిపెండెంట్ పేద పాస్టర్లకు నెలకు 5000 రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం అంజద్ భాష కి, క్రిస్టియన్ మైనారిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపి చర్చిలో భక్తులందరితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు గడచిన గతంలో ఎంతో మంది పాలకులు ప్రజలను పరిపాలించినప్పటికీ పాస్టర్ల కుటుంబాలను పట్టించుకోలేదు. ఎలక్షన్ల ముందు మేనిఫెస్ట్ లో ఇచ్చిన మాటను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలబెట్టుకుని పాస్టర్ల కుటుంబాలకు 5వేల రూపాయల గౌరవ వేతనాన్ని అందించడం అభినందనీయమని వారి పరిపాలన క్షేమంగా వుండాలని యేసు క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉంటాయని రాజుల కొరకు, అధికారుల కొరకు, ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు పి.రవితేజ, శాంతిరాజు, ఎ.అగస్టిన్, రోజా, లీలావతి తదితర భక్తులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

– టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో అరాచక పాలన సాగు తోంది. రాష్ట్రంలో ఇంకా పోలీసుల అత్యు త్సా హం తగ్గడం లేదని, ప్రతిపక్షం ఎక్కడ పర్యటించినా జగన్ గుండెల్లో భయం పట్టుకొని నారా లోకేష్ పలాస పర్యటనను అడ్డుకోవడం, అరెస్టు చేయ డం సిగ్గుమాలిన చర్య అని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ పర్యటనకు వెళ్లినా ప్రభుత్వ వైఖరి పోలీసుల వైఖరి స్పష్టంగా కనపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ దుర్మార్గపు చర్యలను అవలంభిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో కొంత మంది పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని లోకేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అక్కాయపల్లి, చౌటుపల్లి రోడ్డు నందు కాంట్రాక్టర్ రామలింగారెడ్డి ఇంటి వద్ద కడప శాఖ ప్రబోధ సేవా సమితి సభ్యులు నాగమల్లారెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఈశ్వర్, సదానందుడు, రామలింగారెడ్డి, సామ్రాట్‌ల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు 19వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు శుక్రవారం ప్రారంభమైనాయని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి రోజు శ్రీకృష్ణ బోగవానునికి ప్రత్యేక పూజలు, ప్రబోధాలను తత్సంగాలు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. 3వ రోజు ఆదివారం ఉదయం శ్రీకృష్ణ భగవంతునికి పూజలు చేసి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారికి ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపు రామలింగారెడ్డి ఇంటి వద్ద ప్రారంభమై అక్కాయపల్లి, తిలక్‌నగర్, బాలాజీనగర్, కాగితాలపెంట, నబీకోట, తిరిగి అక్కాయపల్లి చేరుకుంది. రోజు ఉదయం సాయంత్రం పూజ కార్యక్రమంతో పాటు జ్ఞాన చర్చలు జరిగాయి. కార్పొరేటర్ బాల స్వామిరెడ్డి, పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా హాజరై స్వామి అనుగ్రహం పొందారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెంలో ఆదివారం జరిగిన చల్లా బాబు కుమారుడు హరి ప్రసాద్, అమరావతి వావాహ వేడుకలో ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం 15వ వార్డులోని వైసీపీ బూత్ కన్వీనర్ గురు చరణ్, చంద్రకళ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎన్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి కుమార్తె, కుమారుడి కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, మున్సిపల్ వైస ఛైర్మెన్లు సాయి కృష్ణ, గోపాలస్వామి, కేశవరెడ్డి, పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, బంగారు శీనయ్య, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, పుత్తా మహేష్, పంగా చెన్నకృష్ణారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, డా॥ వాసుదేవరెడ్డి, ఎస్‌బివి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# నారా లోకేష్ అరెస్ట్ అప్రజాస్వామికం

## టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త




తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాస పర్యటనకు వెళుతున్న నారా లోకేష్‌ను అడ్డుకొని అరెస్ట్ చేసినందుకు నిరసనగా ఆదివారం ఆర్ఎస్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, నిరంకుశ పాలన సాగుతుందని పేర్కొన్నారు. అరాచకపాలనతో పాలన సాగిస్తుం దని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యహితంగా నేతల పర్యటనలు అడ్డుకోవడం దుర్మా ర్గం చర్య అన్నారు. రాష్ట్రంలో కొంతమంది పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తు న్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్‌లు యెద్దల విజయసాగర్, చమర్తి సురేష్‌రాజు, టిడిపి రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, వీరబల్లె మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, మాజీ ఎంపిటిసి మోహన్‌బాబునాయుడు, టిఎస్ఎన్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి నేతి రమేష్‌బాబు, ఉపాధ్య క్షుడు కొండేటి సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు రాము యాదవ్, వీరబల్లె, సుండుప ల్లె మండలాల పార్టీ నాయకులు శివరాంనాయుడు, ప్రసాద్‌రాజు, చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు.

# రెడ్డెమ్మకొండలో శంకుస్థాపనకు వైసిపి నాయకులు బాయ్‌కాట్

## ఎంపి, ఎమ్మెల్యే గైర్హాజరు

## చెర్లోపల్లెలో వైసిపికి తీవ్ర నష్టం కలిగే విధంగా అడుగులు

గుర్రంకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త

చెర్లోపల్లెలో వెలసిన శ్రీరెడ్డెమ్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నేపథ్యంలో స్థానిక వైసిపి నాయకులకు కనీసము సమాచారము ఇవ్వకపోవడంతో ఆ గ్రామ వైసిపి నాయకులు బాయ్‌కాట్ చేశారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపియమ్ఐసి డైరెక్టర్ హరీష్‌రెడ్డిలు గైర్హాజరయ్యారు. చెర్లోపల్లెలో ఇఒ, ఆలయ ఛైర్మన్ తీరుతో వైసిపికి తీవ్ర నష్టం కలిగేవిధంగా వుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెర్లోపల్లెలో వైసిపి నాయకులు బాయకాట్ చేశారని తెలియడంతో అధినాయకులు కూడా రాకపోవడం విశేషం. చెర్లోపల్లెలో వైసిపి నాయకులైన జిల్లా టెలికాం సలహామండలి సభ్యులు శేషాద్రినాయుడు, గ్రామ బిసి నాయకుడు సుధాకర్, గ్రామ సీనియర్ నేత బివిరెడ్డి, చెర్లోపల్లె రెడ్డెప్ప, బాబునాయుడు, ఆర్‌విరమన, హనీఫ్, అమీర్, టి. రెడ్డెప్ప, హైస్కూల్ మాజీ ఛైర్మన్ దేవేంద్రనాయుడు, తదితర నాయకులకు సమాచారమివ్వకుండా ఛైర్మన్, ఇఒలు మాత్రమే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# గుర్రంకొండ గంగమ్మ జీర్ణోద్ధరణ పనులు

గుర్రంకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త



గుర్రంకొండలోని కడప, కలకడ రోడ్డులోనున్న గుర్రంకొండ గంగమ్మ జీర్ణోద్ధరణ పనులు మొదలుపెట్టారు. ఆదివారం ఉదయం 8 గంటలకు గ్రామ పెద్దల సమక్షంలో ప్రతిష్టకు దీటుగా పనులు చేపట్టారు. అక్కడ హిందువులు పురాతన రాళ్ళకు విశేషమైన శిల్పితో చెక్కినవి కనువిందు చేస్తున్నాయి. గుర్రంకొండ గంగమ్మకు పూజలు చేసినవారికి సకల కోర్కెలు తీరునని భక్తులు నమ్మకం. ఇక్కడ ప్రాచీన ఆనవాళ్ళను చూస్తే మొగలుల కాలంనాటి గొప్ప వ్యక్తులు పూజలు చేసినట్లుగా ఆధారాలున్నాయి. ఈ జీర్ణోద్ధరన పనులకు హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,హిందువులు పాల్గొన్నారు.

# రెడ్డెమ్మకొండలో భక్తుల సందడి

గుర్రంకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త

చెర్లోపల్లెలో వెలసిన శ్రీరెడ్డెమ్మకొండ ఆలయ ప్రాంగణం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఈ ఆలయంలో ప్రతి గురు, ఆదివారాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ ఆలయానికి హిందువులేకాక ముస్లిం సోదరులు కూడా పూజలు చేయడం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఆలయానికి సంతానంకోసం మహిళలే ఎక్కువగా వస్తుంటారు. సంతానం కలిగిన మహిళలు రెడ్డెమ్మతల్లికి ఉదయాన్నే పుష్కరిణిలో స్నానమాచరించి చీర, సారె, వెండివిగ్రహాలు, హుండీలో నగదు, బంగారు నగలు కూడా చేయిస్తుంటారు. ఈ ఆలయానికి ప్రతి ఏడాది దుఖానాలు, షాపులు, తలనీలల ద్వారా అదికంగా ఆదాయం వస్తోంది. భక్తులు కూడా మన జిల్లాల నుండీనే కాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండీ భక్తులు వస్తుంటారు. ఆదాయం భారీగా వస్తుండడంతో ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఆటోమొబైల్స్ వైపు అమ్మాయిల మొగ్గు





పోటీ ప్రపంచంలో ఎంతటి కష్టమైన సవాళ్లను స్వీకరించడానికైనా నేటి తరం అమ్మాయిలు వెనుకాడడం లేదు. తాము ఎంచుకునే కోర్సులే కాదు చేసే కొలువ్వలోనూ భిన్నత్వం ఉండేలా మొగ్గుచూపుతున్నారు. విద్యార్థినిలు తమకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అయితేనే బాగుండును అని భావించడం లేదు. మంచి భవిష్యత్తు ఏ రంగంలో ఉందో అటువైపు దృష్టి సారిస్తున్నారు.ట్రిపుల్ ఈ, మెకానికల్ ఇంజనీరింగ్ వైపు వెళ్లి ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో దూసుకెళ్తున్నారు. ఇదివరకు అమ్మాయిలు తక్కువగా ఉండే కోర్ కోర్సుల్లో చేరి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఆటోమొబైల్ రంగంలో పురుషులకే ఎక్కువ ప్రాధాన్యం అన్నది ఒకప్పటి మాట అంటున్నారు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థినులు. మంచి ర్యాంకుతో ఐటీ కోర్సుల్లో సీట్లు వచ్చినా మెకానికల్ వైపు మళ్లుతున్నవారున్నారు. ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కొంతవరకు తగ్గడం కూడా ఒక కారణం. మెకానికల్, సివిల్, కెమికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సులలో దూసుకుపోతున్నారు. బజాజ్ ఆటో వీల్స్, బజాజ్ ఆటోస్ చకాస్ ప్లాంట్‌లో ఇంజిన్లు, బాడీ తయారీ విభాగాల్లో అమ్మాయిలు రాణిస్తున్నారు. 2012లో యమహా మోటార్స్ 200 మంది మహిళా మెకానికల్ ఇంజినీర్లకు అవకాశం ఇచ్చింది. ఫోర్డ్ మోటార్స్‌లోనూ అవకాశాలు అందిపుచ్చుకున్నారు. వ్యవసాయ, నిర్మాణ రంగాల్లో వినియోగించే వాహనాలను తయారు చేసే సంస్థలో మహిళా ఇంజినీర్లు ఉద్యోగాలు సాధించారు.

# ఓటర్‌కార్డుకు ఆధార్ అనుసందానం తప్పనిసరి

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ఓటర్‌కార్డుకు ఆధార్‌కార్డుతో అనుసందానం తప్పనిసరిగా చేయించుకోవాలని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం భారత్ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కురబలకోట మండలంలో ఓటార్‌కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధాన కార్యక్రమాన్ని విఆర్‌ఓలు, బూత్‌లెవల్ ఆఫీసర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మండలంలోని 34వ పోలింగ్‌కేంద్రాలు, బూత్‌లెవల్ ఆఫీస్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ ఒడ్డిపల్లెలోని పోలింగ్ కేంద్రం 231, 232 కేంద్రాల్లో అనుసంధాన కార్యక్రమాన్ని తహశీల్దార్ పరిశీలించారు. ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకానికి ఏర్పాట్లు

– ఆలయ ఈవో మునిరాజా

తంబళ్లపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త



వరుణ యాగానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మునిరాజా తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కుంభాభిషేకం సందర్భంగా ఆలయంలో దూప దీప నైవేద్యాలతో పాటు కుంభాభిషేకం, వరుణ యాగం, ప్రధాన అర్చకులతో నిర్వహిస్తారని అదే విధంగా శివాలయంతో పాటు గౌరమ్మ గుడి, వెలుగు మల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు చెప్పారు. చివరిగా కొండకు వచ్చే వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం సైతం భక్తులు చేపడుతున్నట్లు తెలిపారు.

# రైలుకిందపడి వృద్ధుడు మృతి

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



కురబలకోట రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఆదివారం ఉదయం తిరుపతికి వెళ్ళే పద్మావతి ఎక్స్‌ప్రెస్ కింద వృద్ధుడిపడి మృతి చెందాడు. ములకలచెరువు మండలంకు చెందిన రెడ్డిబాష(60) కురబలకోటకు వచ్చి స్థిరపడ్డాడు. ఇతను మేస్త్రీ పనిచేసి జీవనం సాగించేవాడు. కొంతకాలం నుంచి మతిస్థితమితం లేకుండా తిరుగుతున్నాడని గ్రామస్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం పద్మావతి ఎక్స్‌ప్రెస్ కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. కదిరి రైల్వే పోలీసులు మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

# కోసువారిపల్లిలో ముగిసిన పీర్ల పండగ

తంబళ్లపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త



తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లె లో గత వారం రోజులుగా మొహరం పండగ హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంగా జరుపుకోవడం విశేషం. ప్రతి రోజు పీర్ల మెరవణి, గంధం, అగ్ని గుండ ప్రవేశం, చదివింపులు కార్యక్రమా లు జరిగాయి. సోమవారం చివరి రోజు పీర్ల జల్లీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గ్రామంలోని యువత కుల మతాలకతీతంగా పీర్లను పూల బాసికాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగింపులు నిర్వహించి అనంతరం పీర్లను సృష్టి చేసి భద్రపరిచారు. పలువురు పీర్లకు మొక్కుబడులు చెల్లించుకొని పెద్ద ఎత్తున తమకు తోచిన విధంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉద్యోగం కన్నా సేద్యం మిన్న!



బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యో గం చేసే కుర్రవాడు పత్రికలో రైతుల ఆత్మ హత్యల వార్తను చదివి చలించి పోయాడు. దేశంలో సుమారు డెబ్భైశాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ ఉత్పత్తుల మీదే ఆధారపడుతుంటే వాటిని అందించే రైతులు మాత్రం ఆర్థిక ఇబ్బందులతో బల వంతంగా ప్రాణాలు తీసు కుంటున్నారన్న చేదు నిజాన్ని సహించ లేక పోయాడు. అందుకే వ్యవ సాయ లాభాలను వారికి అందించే దిశగా ఒక సంస్థను స్థాపించాడు. పదిహేనేళ్లుగా తాను చేస్తోన్న ఉద్యోగాన్ని వది లేసి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మధ్యప్రదేశలలో పర్యటించి రైతులను కలిసి సేంద్రియ వ్యవసాయం చేసే దిశగా వారిని ప్రోత్సహించాడు. సేంద్రియ వ్యవసాయం చేయడానికి అవసరమైన శిక్షణను ఇవ్వడానికి ఫీల్డ్ ఆఫీసర్లను నియమించాడు. వీళ్లు రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ భూమిని దున్నడం, సహజ ఎరువ్వలను తయారుచేయడం, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం, పంట చీడలను సహజసిద్ధంగా నివారించే పద్ధతులను తెలియజేస్తారు. శిక్షణానంతరం సేంద్రియ వ్యవసాయ విధానంలో సర్టిఫికెట్ పొందేలా రైతులకు ఫీల్డ్ ఆఫీసర్లు సహకరిస్తారు. దీని వల్ల రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరను పొందగలుగుతారు. ప్రస్తుతం పదమూడు వేల మంది రైతులు సంస్థలో సభ్యులుగా ఉన్నారు. పంటపండించడానికి అయ్యే మొత్తంలో సగానికిపైగా రైతులకు ముందే అందజేస్తాడు దాంతో రైతులకు అప్పుల కోసం చూడాల్సిన పని ఉండదు. సేంద్రియ ఉత్పత్తుల అమ్మకానికి కొన్ని దుకాణలతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇక పండ్లూ, కూరగాయల కోసం తోపుడు బండ్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా తాజా పండ్లను, కూరలను మార్కెట్‌లో అమ్మే విధంగా కొంతమందికి ఉపాధి కల్పించాడు. అవసరమైన వారికి ఇంటికే పంపించే విధంగా కూడా ఏర్పాట్లు చేశాడు. మిగిలి పోయిన వాటిని వృధా కాకుండా వారి సమీపంలోని అనాధ శరణాలయాలకు ఉచితంగా అందిస్తున్నాడు.



# పేదల ప్రజల ఆర్థిక అభివృద్దే జగన్ లక్ష్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు ఆగస్టు 21, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద ప్రజలు సంక్షేమ పథకాలతో ఆర్థికంగా నిలదొక్కుకొని అందరితో సమానంగా జీవనం సాగించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక 30 వ వార్డు కౌన్సిలర్ మీగడ దీప్తి వార్డు వైసిపి ఇన్చార్జి మీగడ చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసు కున్నారు వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజా సమస్యలపై ఆరా తీశారు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులతో చర్చించి అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన కల్పించాలని అధికారులను ఆదేశించారు. 30 వ వార్డులో సుమారు 87% కుటుంబాలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరినట్లు వివరించారు. సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారన్న ప్రతిపక్ష నేత చంద్రబాబు విమర్శలను ఆయన కొట్టిపారేశారు. ప్రతి పేదవాడి ఇంటిలో పిల్లలను విద్యావంతులను చేయడానికి విద్యకు పెద్దపీట వేశారన్నారు అమ్మఒడి జగనన్న విద్యా జీవన జగనన్న వసతి జీవన ద్వారా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతారని , దీనివల్ల పేదవాడి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకొని సంక్షేమ పథకాలకు అనర్హులుగా నిలుస్తారని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి బండారు సూర్యనారాయణ ఎద్దుల రాయపరెడ్డి ప్రభుత్వ అధికారులు మరియు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 68755 ఓటరు కార్డులకు ఆధార్ లింక్ చేశాం

– ఎన్నికల డీటీ హరిప్రసాద్

తంబళ్లపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:




కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం ఒక్క రోజే తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాల్లో 68755 మంది ఓటర్‌కార్డుకు ఆధార్ కార్డు లింక్ చేపట్టినట్లు ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన తంబళ్లపల్లె, కురబలకోట, ములకల చెరువు మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి బూత్ లెవెల్ ఆఫీసర్లు చేపట్టిన ఆధార్ లింకు కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధార్ అనుసంధాన కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఆయన వెంట వీఆర్వోలు, కార్యదర్శులు బీఎల్‌ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి డిగ్రీకి దరఖాస్తులు ఆహ్వానం

మదనపల్లెక్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటిలో డిగ్రీకి దరఖాస్తులు చేసుకోవాలని కోఆర్డినేటర్ వెంకటశివారెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బిఎ. బికాం, బిఎస్‌సి కోర్సులలో చేరుటుకు ఇంటర్ రెగ్యులర్, ఇంటర్ ఓపెన్, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషన్ కోర్సుల్లో పాసైన విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈ నెల 30తేది వరకు కలదన్నారు. అడ్మిషన్లు కోసం 8317654896, 7382729684 నెంబర్లకు ఫోన్‌లో సంప్రదించాలని తెలిపారు.

# గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి



అత్యంత ప్రాచీన ఆలయాలలో గంగాపురం చెన్నకేశవ స్వామి ఆలయం ఒకటి. ఇక్కడి మూలవిరాట్టు శంఖం, చక్రం, గద, కమలాలను ధరించి భక్తులకు సాక్షాత్కరిస్తాడు. కృత యుగంలో ఒక విష్ణుభక్తుడు స్వామి కోసం తపస్సు చేయగా ఆయన తపస్సుకు మెచ్చిన విష్ణుమూర్తి ప్రత్యక్షమై ఏం వరం ఆవాలో కోరుమంటాడు. ఆ భక్తుడు 'నేను ఒక దేవాలయాన్ని నిర్మించాలను కుంటున్నాను. అందులో మీరు చెన్నకేశవ్వడిగా కొలువ్వదీరి నన్ను అనుగ్రహించమని' వేడుకున్నాడు. అందుకు విష్ణుమూర్తి కొలువ్వదీరేందుకు సమ్మతిస్తాడు. ఆలయ నిర్మాణం పూర్తికాగానే ఆ భక్తుడు ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులను లెక్కిస్తాడు. దాంతో ఆగ్రహించిన విష్ణుమూర్తి దేవ శిల్పులను పిలిచి మరో ఆలయాన్ని కట్టమని చెప్పి, అందులో చెన్నకేశవ్వడు స్వయంభూగా వెలసి పూజలందు కుంటున్నాడు. ఆ ఆలయమే నేటి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయం. గంగాపురం చాళుక్య చక్రవర్తుల ఉపరాజధానిగా వెలసింది. క్రీ.శ. 11వ శతాబ్దంలో ఈ గ్రామాన్ని త్రైలోక మల్లకేశవపురంగా పిలిచేవారని పశ్చిమ చాళుక్య శాసనాల ద్వారా తెలుస్తున్నది.పశ్చిమ చాళుక్య రాజు మొదటి త్రైలోక్యమల్ల సోమేశ్వరుడు గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించాడు. పశ్చిమ చాళుక్య రాజులు వైజయంతి పురాన్ని రాజధానిగా, గంగాపురాన్ని రెండో రాజధానిగా చేసుకుని పాలించారు. బాదామి చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూట వంశీయుల కాలం, కందూరు చోడుల కాలంతోపాటు కాకతీ, గోన, మల్యాల, పద్మనాయకాది రాజవంశీయుల పాలనలో గంగాపురం ప్రముఖ పట్టణంగా వెలుగొందింది. క్రీ.శ.1091 సంవత్సరం నాటికే లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ప్రసిద్ధి.

# దంపతులపై దాడి

మదనపల్లెక్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

భూ వివాదం కారణంగా దంపతులపై దాడిచేసి గాయపరచిన సంఘటన ఆదివారం కురబలకోట మండలంలో చోటుచేసుకొంది. ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. మండలంలోని అంగళ్ళు పంచాయతీ తుమ్మచెట్లపల్లెకు చెందిన దంపతులు గంగులమ్మ వెంకటరమణలకు అదే ప్రాంతానికి చెందిన రెడ్డెప్ప వర్గీయులతో ఆస్థి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో పొలం దగ్గర ఉన్న గంగులమ్మ వెంకటరమణాలపై ప్రత్యర్థులు పొలగంటి రెడ్డెప్ప, వెంకటేష్ తదితరులు దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన బాధితులను స్థానికులు చికత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి ఘటనపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసుదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యం మేస్త్రీ మృతి

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఓ తాపీమేస్త్రీ మృతి చెందిన సంఘటన కురబలకోట మండలం కడప మార్గంలో ఏపి గౌడన్ వద్ద జరిగింది. కురబలకోటలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన సయ్యద్‌బాషా(53) తన ద్విచక్రవాహనంలో శనివారం రాత్రి అంగళ్ళుకు బయలుదేరాడు. మార్గమద్యంలో ఏపి గౌడాన్ వద్ద ఇనుసపా మాన్లతో ఆగిఉన్న లారీని ఢీ కొన్నాడు. తీవ్ర రక్తగాయాలతో సయ్యద్‌బాషా అక్క డిక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఇనుపలారీకి ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. ఆదివారం మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ముదివేడు ఎస్ఐ సుకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సందర్శకులతో కిటకిటలాడిన వేంపల్లె రాజీవ్ పార్కు

వేంపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త :



వేంపల్లెలోని రాజీవ్ పార్కు ఆదివారం సందర్శకులతో కిటకిటలాడింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, స్థానిక జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి చొరవతో రూ.3.20కోట్ల వ్యయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పార్కును ప్రాంభించారు. మండల కేంద్రమైన వేంపల్లెకు చుట్టూ చక్రాయపేట, వేముల, వీరపునాయునిపల్లె, పెండ్లిమర్రి మండలాల నుంచి సందర్శకులు పార్కుకు వస్తుండటంతో కిటకిటలాడుతోంది.

# లక్ష్మీ నరసింహ స్వామి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## వృద్ధురాలి వైద్య చికిత్సలకు రూ.3 వేలు చేయూత

బద్వేలు అర్బన్, ఆగష్టు 21 ప్రభాతవార్త :



ఇటీవల కాలంలో వల్లెరవారిపల్లె దేవస్థానం పూజారి పెంచలయ్య స్వామి ప్రజాసేవ చేసేందుకు స్థాపించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫౌండేషన్ ద్వారా అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఆసరా కోల్పోయిన వృద్ధులకు, అనాథలకు చేయూతనిచ్చేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి జన్మ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫౌండేషన్ నిర్వాహకులు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో తెలుగు గంగ కాలనీలో ఉండే అనాథ వృద్ధుల మధ్య కేకు కట్ చేసి వృద్ధులకు తినిపించి రవీంద్రనాధ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు అల్పాహారాన్ని వారి చేతుల మీదుగా అందజేసి, గత 2 రోజుల క్రితం వృద్ధాశ్రమంలో అకస్మాత్తుగా కాలు జారి కింద పడి కాలు విరిగిన వృద్ధురాలికి 3 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పెంచలయ్య స్వామి చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాహకులు రవి కుమార్‌కు అందజేశారు. అలాగే వృద్ధురాలికి మెరుగైన వైద్యం కోసం శ్రీ వెంకటేశ్వర కామన్ బెడ్స్ అండ్ లాడ్జి అధినేత పబ్బతి హజరత్ వారి వంతుగా 2 వేల రూపాయలుతో పాటు పలువురు దాతలు ముందుకొచ్చి వారి వంతు సహాయం అందజేశారు. అనంతరం పెంచలయ్య స్వామి మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన వృద్ధులకు, అనాథ పిల్లలకు తమ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి జన్మ దినోత్సవం పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం తమకు ఎంతో సంతోషకరం అని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మెడికల్ స్టోర్ అధినేత దర్శి సుబ్బరాజా, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, ముమ్మడిరెడ్డి నాగేంద్ర రెడ్డి, చల్లా నరసింహారెడ్డి, దుద్యాల సత్యం, కొణిజేటి చంద్రశేఖర్, దర్శి తేజా, గొడ్లవీటి సిద్దయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్‌లో మెరుగైన భోజన వసతి కల్పించాలి

ఓబులవారిపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:




ఓబులవారిపల్లె మండలం కడప - చెన్నై ప్రధాన రహదారి పక్కన ఉన్న ఏపీఎస్‌డబ్ల్యూఆర్ సంజీవ్‌పురం గురుకుల పాఠశాలలో మెరుగైన భోజన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించాలని దళిత నాయకులు కోరుతున్నారు. ఇటీవల ఓ నాయకుడు ఓ ట్రస్ట్ ద్వారా ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఇవి లేక తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులకు బాత్‌రూంలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రతి రోజూ భోజన వసతి సరిగా లేకపోవడంతో కొంత మంది విద్యార్థులు బయట హోటళ్లలో బస చేసే వారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు భోజన వసతి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా వాటిలో కొందరు అధికారుల నిర్వాకంతో వారి లాభాపేక్ష వల్ల విద్యార్థులకు మెరుగైన భోజన వసతి అందలేదనే చెప్పవచ్చు. ఈ విషయాలను తల్లిదండ్రులకు కాని, బయట ప్రజలకు తెలిపితే అక్కడ ఉపాధ్యాయులు వారిని పశువుల కంటే హీనంగా కొట్టడం,విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతి, భోజన వసతి కల్పించాలని కోరుతున్నారు.

# అనాధ వృద్ధురాలు పట్ల మానవత్వం చాటిన మున్సిపల్ కమీషనర్

బద్వేలు అర్బన్, ఆగష్టు 21 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే సిద్దవటం ఈశ్వరమ్మ అనే ఓ అనాథ వృద్ధురాలు గత కొద్ది రోజులుగా గుండెపోటు వచ్చి సంజీవని హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య సేవలందించారు. అయితే ఆదివారం ఉదయం అనాథ వృద్ధురాలు అకస్మాత్తుగా మృతిచెందింది. ఈ విషయాన్ని ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి మున్సిపల్ సిబ్బంది ద్వారా అనాథ వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించారు. ఈశ్వరమ్మ మేనకోడలు అయిన లక్ష్మీదేవి మరియు ఆమె బావ కుమారులకు సమాచారం ఇవ్వగా వారు కూడా అంత్యక్రియల్లో పాల్గొని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనాథ వృద్ధురాలికి మున్సిపల్ కార్మికుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు రవి కుమార్ మున్సిపల్ కమీషనర్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# నారా లోకేష్ అరెస్ట్ అప్రజాస్వామికం

– తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాష

బద్వేలు అర్బన్, ఆగష్టు 21 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పలాస పర్యటనను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక సిద్దవటం రోడ్‌లోని మసీదు కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస 27వ వార్డు కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ ఇంటిని కూల్చివేసేందుకు సంబంధిత అధికారులు రెండు రోజుల క్రితం ప్రయత్నించారు. స్థానికులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని, సూర్యనారాయణను పరామర్శించేందుకు ఆదివారం పలాసకు వెళుతున్న నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకులు రాష్ట్రంలో ఎక్కడా తిరగలేని పరిస్థితి సృష్టించడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసు వ్యవస్థ కూడా పూర్తిగా సహకరించడం ద్వారా రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు తెలుగుదేశం పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట ఐజయ్య, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవీ పురంలో ఘనంగా సక్కుబాయ్ శివలింగ ప్రతిష్ఠ

ఓబులవారిపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం జీవీ పురం గ్రామంలో గ్రామస్థులు ఆదివారం సక్కుబాయ్ శివలింగ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. పండర భజన గురువు మడగల రాజయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించి అత్యంత భక్తి శ్రద్ధలతో సక్కుబాయ్ అమ్మవారికి మొక్కులు చెల్లించి అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలుండి పొంగళ్లు పెట్టుకొని శివలింగ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పండర భజన బృందం పాల్గొని పూజలు నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కడపలోనే మెరుగైన వైద్యం

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఇతర రాష్ట్రాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఎముకలు, కీళ్లకు సంబంధించి మన కడపలోనే శస్త్ర చికిత్స అందించనున్నట్లు డా.విద్యాసాగర్ రెడ్డి అన్నారు. విద్యాసాగర్ ఆర్థోపెడిక్ ఆసుపత్రిని ఎంపీ అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్‌బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి సందర్శించారు. వారిని డాక్టర్ సన్మానించారు.

# సైబర్ నేరగాళ్ళకు చెక్ పెడదాం

## – ఖాతాల్లో నగదు ఇలా సురక్షితం – 1930కు సమాచారం ఇస్తేచాలు



మదనపల్లెక్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మదనపల్లెకు చెందిన ఓ ఉపాధ్యాయుడి చరవాణికి ఏటిఎం కార్డు బ్లాక్ అయ్యిందని ఓ అగంతకుడు ఫోన్‌చేసి చెప్పాడు. వెంటనే ఏటిఎం నంబర్‌తో పాటు వెనుక ఉన్న సీవివి నెంబర్ చెప్పాలని కోరాడు. దీంతో ఏటిఎం కార్డు ఆన్‌బ్లాక్ చేయించుకునేందుకు ఉపాధ్యాయుడు అగంతకుడికి కార్డు సమాచారం ఇచ్చాడు. ఇచ్చిన నిమిషాల్లోనే ఉపాధ్యాయుడి ఖాతాలో ఉన్న రూ.9వేలు కాజేశారు. దీంతో ఉపాధ్యాయుడు వెంటనే 1930కు సమాచారం ఇచ్చి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు బ్యాంకు అధికారులతో మాట్లాడి ఇతని ఖాతానుంచి ఏ ఖాతాకు డబ్బు వెళ్లిందో పరిశీలించి ఆ ఖాతాను బ్లాక్ చేయించారు. సైబర్ నేరగాడు డబ్బు వేసుకున్న ఖాతాలోకి డబ్బు మాత్రం పడుతుంది. కానీ ఆ డబ్బు తీసుకునే వెసులుబాటు లేకుండా చేశారు. మదనపల్లెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి పిలిపిన్స్‌కు చెందిన ఓ మహిళ తమకు కొంత డబ్బు ఇస్తే దానికి ఐదురెట్లు ఇస్తామని చెప్పడంతో రూ.60వేలు డబ్బు వేసింది. అయితే డబ్బు తిరిగి వేయకపోవడంతో బాధితురాలు పిలిఫిన్స్‌కు చెందిన మహిళతో చాటింగ్ చేసింది. మరో ఐదువేలు వేస్తే మొత్తం ఇచ్చేస్తామని అక్కడి నుంచి సమాచారం రావడంతో తాను మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించింది. అయితే బాధితురాలు ఆదివారం పోలీసులను ఆశ్రయించడంతో బ్యాంకు సెలవులో ఉండడంతో డబ్బు ట్రాన్స్‌క్షన్ జరిగిన ఖాతాను సీజ్ చేయలేకపోయారు. దీంతో బాధితురాలు రూ.60వేలు పోగొట్టుకొంది. చదువుకొన్న వారిలోనే ఎక్కువగా బాధితులు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో చదువుకొన్న వారే ఎక్కువగా మోసపోతున్నారు. అత్యాశకు పోవడం, అనవసరమైన లింక్‌లు ఓపెన్ చేయడం ఆన్‌లైన్ ద్వారా వచ్చే వాటికి సంప్రదించడం వల్ల తరచూ సైబర్ నేరగాళ్ళ బారిన పడుతున్నారను. రాజస్తాన్, ఒడిస్సా, బీహార్ ప్రాంతాల నుంచే ఎక్కువ మంది సైబర్ నేరగాళ్ళ ఉచ్చు పన్నుతున్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడి ఖాతాల్లో డబ్బు కాజేస్తే వెంటనే బాధితులు 1930కు సమాచారం ఇస్తే సంబంధిత బాధిత వివరాలు పోలీసులకు వెలుతాయి. వెంటనే బాధితులు ఖాతాను ఫ్రీజ్ చేయడంతో పాటు బాధితులు ఖాతా నుంచి ఏ ఖాతా కోసం వెళ్ళిందో ఆ ఖాతాను కూడా ఫ్రీజ్ చేయడం జరుగుతుంది. ఘటన జరిగిన వెంటనే పోలీసులను ఆశ్రయిస్తే సాధ్యమైనంత వరకు ఖాతాల్లో డబ్బు కాపాడే అవకాశం ఉంది. సైబర్ నేరగాళ్ళు సెలవురోజుల్లోనే ఎక్కువగా నేరాలకు పాల్పడుతున్నారు.

### వెంటనే సమాచారం ఇస్తే ఉపయోగం : సిఐ మురళీక్రిష్ణ



సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930కు గాని 100కు గానీ డయిల్ చేసి సమాచారం ఇస్తే వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేసి ఖాతాను ఫ్రీజ్ చేస్తామని రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. ఆలస్యం చేస్తే డబ్బును కాపాడటం కష్టం అవుతుంది. ఇప్పటికే కొందరి సైబర్ నేరగాళ్ళ బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశాం. ప్రజలు అత్యాసకు వెళ్ళి ఉన్న డబ్బును పోగొట్టుకోవద్దు. ముఖ్యంగా చదువుకున్న వారు అప్రమత్తంగా ఉండాలని సిఐ తెలిపారు. అనవసరమైన లింక్‌లు ఓపెన్ చేయవద్దు, ఆన్‌లైన్‌లో వచ్చే ప్రకటనలకు స్పందించి మోసోపోవద్దు, సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి డబ్బు పోగొట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలి.

# నాగా లోకేష్‌బాబును అరెస్ట్ చేయడం దుర్మార్గం

– సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్, ఆగస్టు 21ప్రభాతవార్త:



ముందస్తుగా ఎటువంటి నోటీసు లేకుండా పేదల ఇళ్లను కూల్చి వేస్తున్నందుకు బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న నారా లోకేష్ బాబుని పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని టిటిడి పాలకమండలి మాజీ సభ్యురాలు, టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ బాధితులైన ప్రజలు ప్రతిపక్షాలు పరామర్శించకూడదనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిసో_ందన్నారు. ఇది ప్రజా స్వామ్య వ్యవస్థకు మచ్చ లాంటిదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంత పోకడలు సరైనవి కాదన్నారు. పోలీసులు తాము ప్రభుత్వ ఉద్యోగులు అనే సంగతి మర్చిపోయి పూర్తిగా ఒక పార్టీ కార్యకర్తల్లాగా పని చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే పేదల ఇళ్లను అక్రమ తొలగింపు పేరుతో కూలదోసి పేదలు ఉండడానికి ఇల్లు లేకుండా చేస్తున్నారన్నారు. ప్రజాగ్రహం ముందు ఎటువంటి నియంత ప్రభుత్వాలు నిలబడవన్న విషయాన్ని అధికార పార్టీ గుర్తించాలన్నారు.

# 15వ ఐద్వా సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 21ప్రభాతవార్త:



స్థానిక పోరుమామిళ్ళలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం ఐద్వా సంఘం (మహిళా సంఘం) ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ఐద్వా సంఘం మండల మహాసభలు విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐఎన్. సుబ్బమ్మ, ఐద్వా సంఘం పోరుమామిళ్ళ గౌరవాధ్యక్షులు నగిరి భైరవ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.ఎన్. సుబ్బమ్మ మాట్లాడుతూ దేశంలో మహిళా చట్టాలు నామమాత్రంగా ఉన్నాయని మహిళలపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, ఒకపక్క మహిళలను వేదికలలో గౌరవిస్తూ ఒక పక్క మహిళలను చిన్నచూపు చూడడం ప్రభుత్వాలకు తగదన్నారు. దిశ చట్టం వచ్చి దిశ తిరుగుతాదనుకుంటే అయోమయ స్థితిలో ఉందన్నారు. రాజకీయంగా దిశా చట్టం ఉందన్నారు. వంట గ్యాస్, కూరగాయలు కరెంట్ ఇవన్నీ పెరగడంపై మహిళలపై భారాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభల్లో పోరుమామిళ్ళ ఐద్వా సంఘం అధ్యక్షులు నల్లబోతుల వరలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి షేక్ గౌసియా బేగం, కమిటీ సభ్యులు బీబి, లూర్దుమేరి, విజయమ్మ, లైసమ్మ, మోక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ వ్యాపారులను కట్టడి చేయాలి

## ఉద్యానవన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

రాజంపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త



వ్యాపారులు సిండికేట్‌గా మారి ఉద్యానవన రైతులను దోచుకొంటున్నారని బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ధ్వజమెత్తారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి అరటి, బొప్పాయ పంటల ధరలను విపరీతంగా తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. అరటి కిలో 24 రూపాయలు కాగా నేడు 10 రూపాయలకు పడిపోయిందన్నారు. బొప్పాయ 15 రూపాయలు ధరలు ఉండేదని, 10 రూపాయల కంటే తక్కువకు పడిపోయిందన్నారు. పంట చేతికొచ్చే సమయంలో రైతులను దోచుకొంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఉద్యానవనశాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులతో చర్చించి ఉద్యానవన రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, కంబాల శ్రీనివాసులు, పి.పాపయ్య, జికె నాగరాజు, గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ అరెస్టును తీవ్రంగా ఖండించిన యనమల సుధాకర్

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 21ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పట్ట పగలే నడిరోడ్డు మీద ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్, రాష్ట్ర వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్ మండిపడి నారా లోకేష్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక ఆటవిక రాజ్యంలో ఉన్నామా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలకు బలైన వారి పరామర్శకు ఎందుకు అనుమతించట్లేదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలపై ప్రభుత్వం కక్ష్య సాధింపు కొనసాగిస్తుందని, రాజారెడ్డి రాజ్యాంగంలో బాధితులకి అండగా నిలబడటానికి నీ పోలీసుల అనుమతులు కావాలన్నారు. మీ ముందు ముఖ్యమంత్రులు ప్రజాస్వామ్యస్ఫూర్తిని మరిచి మిమ్మల్ని అడ్డగించి ఉంటే మీరు ఓదార్పు యాత్రలు, పాదయాత్రలు చేయగలిగేవారా అన్నారు. అధికార పార్టీకి తలొగ్గి ఇలాంటి చర్యలకి పాల్పడే పోలీసులు కూడా జగన్‌మోహన్‌రెడ్డి వైసిపికి మాత్రమే జీవితకాల అధ్యక్షుడని ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి కాదని గుర్తుపెట్టుకోవాలన్నారు. తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని, తెలుగుదేశం పార్టీ నేతలను బేషరతుగా విడుదల చేయాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని, దీనికి పూర్తి బాధ్యత వైసిపి ప్రభుత్వం పోలీసులు వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

# నారా లోకేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : తెదేపా నాయకులు

కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రైతు నాయకుడు లక్ష్మీరెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారా లోకేష్ ఉత్తరాంధ్ర పర్యటను వైకాపా పోలీసులు అడ్డుకోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ అరాచకాలకు బలైన వారిని పరామర్శించేందుకు ఎందుకు అనుమతించలేదని వారు ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నిస్తే కేసులు, దాడులు లేదా అంతమొందించడం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. గత ముఖ్యమంత్రులు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరిచి తమరిని అడ్డగించి ఉంటే ఓదార్పు యాత్రలు, పాదయాత్రలు చేయగలిగేవారా, విమానాశ్రయం వద్ద ఎందుకు అడ్డుకున్నారు. అడ్డుకున్నందుకు కారణాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలి లలేదా పర్యటనకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి కాదన్న విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకో వాలన్నారు. తాము చూస్తున్నాం.. గమనిస్తున్నాం, రాసుకుంటున్నాం బదులు తీరుస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జలతోటి జయకుమార్, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి ఆమూరి బాలదాసు, లాయర్లు శివ శంకర్‌రెడ్డి, గుర్రప్ప, జింకా శ్రీను, మాసాపేట శివ, నబీకోట్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# పార్టీ కోసం యువత నడుం బిగించాలి

సంబేపల్లి, ఆగస్టు 21ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా టిడిపి పార్టీ కోసం యువత నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి టిడిపి పార్టీ ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు నియోజకవర్గపు తెలుగుదేశం నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబులు పిలుపునిచ్చారు. ఆదివారం దుద్యాల గ్రామం పొట్టిరెడ్డిగారి పల్లెలో టిడిపి నాయకుడు మదిరెడ్డి రమేష్‌రెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. యువత ఆధ్వర్యంలో నాయకులకు ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం యువత నడుం బిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సభ్యులు చిన్న వీరాస్వామి, సహదేవ శివప్రసాద్, మనికుంట, రమణయ్య, ప్రసాద్, మడితాటి కిరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శశిధర్ రెడ్డి, గోపాల్, సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామా ఆంజనేయులు, బడిశెట్టి రవికుమార్, కె.సి. ప్రసాద్, బండకింద మనోహర్, మస్తాన్, కోటి, వాకా వాసు తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ ఫర్వతుల్లాకు ఘన సన్మానం


కడప వైద్య విభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



కడప నగరంలోని కమాల్ సాహెబ్ స్మారక హిందీ భవన్ వ్యవస్థాపకులు కె.ఎస్.ఫర్వతుల్లాకు మైసూర్ నగరంలోని జగన్‌మోహన్ ప్యాలెస్ నందు ఘన సన్మానం జరిగింది. ఆదివారం కర్నాటక రాష్ట్రంలోని మైసూర్‌లోని పుష్ప హిందీ మహా విద్యాలయం వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో అలహాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ గ్రామీణ విద్యా భారతి పూర్వ కులపతి డా.రామ్ మోహన్ సాదక్, ఎన్‌సీఈఆర్టీ డీన్ మూర్తి, మానవ గంగోత్రి మైసూర్ హిందీ విభాగాధ్యక్షురాలు డా.ప్రతిభా మాదలియార్, కార్గిల్ యుద్ధ సేనాని చేతన్ కుమార్ ఫర్వతుల్లాను ఘనంగా సత్కరించారు. కడప జిల్లాలో ఈయన గత 32 సంవత్సరాల నుంచి ఉచిత హిందీ భాషా ప్రచారం చేయడమే కాక ఈయన శ్రీలంక, నేపాల్ దేశాల్లో పర్యటించి హిందీ ప్రచారం కావించారు. 11వ ప్రపంచ హిందీ సభకు భారతదేశ ప్రతినిధిగా మారిషస్ దేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈయన హిందీ సేవలను రాజ్యసభ టీవీలో కొనియాడారు. వచ్చే నెల 24వ తేదీన మహారాష్ట్రంలో వెండి పతకం కూడా అందుకోనున్నారు.

# విగ్రహం పున: ప్రతిష్ఠ

పుల్లంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ నిత్య సత్యానంద ఆశ్రమం(బొంబాయి స్వామి) స్వామిజి విగ్రహాన్ని భక్తులందరు కలిసి పున: ప్రతిష్ఠకావించారు. స్వామిజి ఆశ్రమం గత దశాబ్దాల కాలంగా ఉండగా చిట్వేలి రోడ్డులో పుల్లంగేటిపై హైలెవల్ వంతెన నిర్మించడంతో ఆశ్రమం రోడ్డుకంటే తగ్గ అయిపోయింది. దాంతో స్వామిజి ఆశ్రామానికి చెందిన భక్తులందరు కలిసి ఆశ్రమాన్ని మరో అంతస్తుకు పెంచారు. కింది అంతస్తులో ఉన్న స్వామిజి విగ్రహాన్ని పై అంతస్తులోకి మార్చి పున: ప్రతిష్ఠను ఆదివారం కావించారు. ఈ సందర్భంగా స్వామిజి ఆశ్రమం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ నిత్య సత్యానందస్వామిజి విగ్రహం పున: ప్రతిష్ఠ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు స్వామిజి శిష్యుడు అంతటి చలపతి తెలియజేశారు. ఈ పున: ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి తండోపతండాలుగా భక్తులు ఆశ్రమం చేరుకొని పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లూథరన్ చర్చినందు క్రైస్తవులకు ఘనసన్మానం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ఎఎల్‌సి లూథరన్ చర్చినందు ఫాస్టర్ పి.ప్రభాకర్, సెక్రటరి పిడుగు విజయ్‌కుమార్, ఛైర్మన్ కన్నా ఆధ్వర్యంలో దాదాపు 35 మంది క్రైస్తవులకు ఘనసన్మాన కార్యక్రమాన్ని ఎస్ఎఎల్‌సి బిషప్ రేవా. జెడి సుందర్‌శేఖర్, బత్తిన విజయ్‌కుమార్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టినట్లు సెక్రటరి పిడుగు విజయ్‌కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరు సంఘాన్ని అభివృద్ధి చేసిన తరుణంలో వారిని అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిట్రీట్ సెంటర్ ఇన్‌ఛార్జి పి.భగవాన్‌దాస్, సంఘస్థులు శాంతమ్మ థామస్, టి.పుష్పరాజ్, సుకేసిని, దినకర్, జోసప్‌తో పాటు సంఘ యువకులు భాను, వి.ప్రభాకర్, సాల్మన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘస్థులను పూలమాలలు, శాలువాలతో ఘనసన్మాన్ని నిర్వహించారు.

# రాజంపేట నియోజకవర్గానికి బ్రహ్మయ్య సేవలు చిరస్మరణీయం

## జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే పసుపులేటి బ్రహ్మయ్య రాజంపేట నియోజకవర్గానికి అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ రహదారిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద పసుపులేటి పవన్, ప్రదీప్ ఆధ్వర్యంలో వారి తండ్రి పసుపులేటి బ్రహ్మయ్య 3వ వర్ధంతి వేడుకలు జరిగాయి. బ్రహ్మయ్య చిత్రపటానికి చమర్తి జగన్‌మోహన్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మయ్య హయాంలో రాజంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చిరస్మరణీయమన్నారు. రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య మాట్లాడుతూ బ్రహ్మయ్య హయాంలో ప్రతి గ్రామానికి మంచినీటి ట్యాంకు, సిమెంట్ రోడ్లు నిర్మించిన విషయాన్ని ప్రజలు ఎవరూ మరిచిపోరన్నారు. నియోజకవర్గానికి ఆయన అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి తెలుగుదేశంపార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత పి.కొండయ్యనాయుడు, పారా సుబ్బానాయుడు, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ సురేష్‌రాజు, పల్లె సుబ్రమణ్యం, పబ్బిశెట్టి సుబ్రమణ్యం, న్యాయవాది టి.లక్ష్మీనారాయణ, మేడికొండు రవికుమార్, పసుపులేటి శేఖర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్‌వి రమణ, నందలూరు మాజీ జడ్‌పిటిసి వై.వెంకటేశ్వర్లు, చింతల హరీష్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ పోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.